

నిరంతరం ప్రజల పక్షం

RNI APTEL No : 2022 / 82000

సీమరత్నం

తెలుగు దిన పత్రిక

RNI APTEL 2022/82000

నిరంతరం ప్రజల పక్షం

సీమరత్నం

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

PRESS

కర్నూలు జిల్లా కేంద్రము గా వెలువడుతున్న "సీమరత్నం" తెలుగు దినపత్రిక కు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణా రాష్ట్రం లోని అన్ని జిల్లాలలో, నియోజకవర్గం మరియు మండల స్థాయిలో వార్తా సేకరణ కొరకు రిపోర్టర్లు కావలెను. జర్నలిజంపై ఆసక్తిగలవారికి అవకాశం కల్పిస్తున్నాం. ఆసక్తిగలవారు ఈ క్రింది చిరునామాకు సంప్రదించవచ్చు.

ఎడిటర్ :
జి. రామాంజినేయులు యాదవ్
ఫోన్ : 7075090712 - 9177701527

ఎడిటర్ : జి . రామంజినేయులు | సంపుటి : 04 సంచిక : 713 | పేజిలు : 04, వెల రూ. 3 రూ/ | బుధవారం 18-11-2026

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



మణుగూరులో వరుస ప్రకంపనలు

- ఊగిన ఇళ్లు, హడలిపోయిన ప్రజలు
- మణుగూరు ప్రాంతంలో వరుసగా రెండుసార్లు భూప్రకంపనలు
- ఉదయం సమయంలో భారీ శబ్దాలు రావడంతో ఇళ్ల నుంచి పరుగులు తీసిన స్థానికులు
- భూకంప తీవ్రతపై ఇంకా అధికారిక సమాచారం విడుదల చేయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ
- గోదావరి లోయ ప్రాంతంలో గతంలోనూ నమోదైన పలు స్వల్ప ప్రకంపనల ఘటనలు

హైదరాబాద్ :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పరిసర ప్రాంతాల్లో నేడు (నవంబర్ 17) వరుసగా భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఉదయం సమయంలో స్వల్ప వ్యవధిలోనే రెండుసార్లు భూమి కంపించడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఏం జరుగుతుందో అర్థంకాక ఇళ్ల నుంచి ఒక్కసారిగా రోడ్లపైకి పరుగులు తీశారు.స్థానికులు తెలిపిన - మిగతా 2 లో

శబరిమలలో తిరుపతి తరహా మెగా ప్రాజెక్టు


- తిరుపతి మోడల్‌లో శబరిమల అభివృద్ధి.. కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం
- అయ్యప్ప భక్తులకు అత్యాధునిక వసతులు
- సమగ్ర మౌలిక వసతుల కల్పన
- కొచ్చి విమానాశ్రయంలో 5,000 చదరపు అడుగుల్లో ప్రత్యేక సేవా కేంద్రం
- భక్తుల రాకను మరో 50 శాతం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం



కేరళ :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమలలో తిరుమల-తిరుపతి తరహాలో భారీ మౌలిక వసతుల ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్ ప్రకటించారు. శబరిమలకు వచ్చే అయ్యప్ప భక్తులకు సమగ్రమైన రీతిలో అత్యాధునిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ మెగా ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం (సియాల్) ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శబరిమల యాత్రికుల సహాయ కేంద్రాన్ని (ఫెసిలిటేషన్ సెంటర్) ముఖ్యమంత్రి ప్రారంభించారు. - మిగతా 2 లో

మోదీ చాలా 'టఫ్ మ్యాన్'




ఢిల్లీ :

ఫిలిప్పీన్స్‌లోని మనీలా వేదికగా జరిగిన క్వాడ్ దేశాల సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల తర్వాత, ఆసియాన్ సదస్సు సందర్భంగా జరిగిన - మిగతా 2 లో

- క్వాడ్ వేదికగా భారత ప్రధానిపై ట్రంప్ వ్యాఖ్యలు
- మనీలాలో జరిగిన క్వాడ్ సదస్సులో మోదీని 'గట్టి వాడు'గా అభివర్ణించిన ట్రంప్
- క్వాడ్ సమావేశంలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాధినేతల చర్చలు
- 85 మిలియన్ డాలర్ల వ్యయంతో ఏఐ యాక్సిలరేటర్ ప్రారంభమిస్తామన్న ట్రంప్
- సముద్ర జలాల రక్షణ కోసం 4 దేశాల సైన్యాలతో ఉమ్మడి మిలిటరీ విన్యాసాలు
- అరుదైన ఖనిజాల ఉత్పత్తిలో భారత్, జపాన్ భాగస్వామ్యాన్ని కొనియాడిన ట్రంప్

పోటీ కాదు, సహకారమే మన భవిష్యత్తు

- ఆసియాన్ సదస్సులో ప్రధాని మోదీ
- భారత్ అభివృద్ధి, ఆసియాన్ శ్రేయస్సు ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయన్న మోదీ
- 'యాక్ట్ ఈస్ట్' విధానంతో ఇరుపక్షాల మధ్య బంధం మరింత బలోపేతం
- వికసిత భారత్ 2047, ఆసియాన్ విజన్ 2045 లక్ష్యాలు కీలకం
- ప్రస్తుత ప్రపంచానికి శాంతి, స్థిరత్వం ఎంతో అవసరమని వ్యాఖ్య




ఢిల్లీ :

భారత్ అభివృద్ధి, ఆసియాన్ దేశాల శ్రేయస్సు ఒకదానితో ఒకటి గాఢంగా ముడిపడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇరుపక్షాల భవిష్యత్తును పోటీతత్వం కాకుండా సహకారం నిర్దేశించాలని ఆయన పిలుపునిచ్చారు. మనీలాలో జరిగిన 23వ ఇండియా-ఆసియాన్ సదస్సులో మోదీ ప్రసంగించారు.భారత్, ఆసియాన్ దేశాలు కలిస్తే ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతు ఉంటాయని మోదీ గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మన - మిగతా 2 లో

కెరీర్‌లో ఇది మంచి అవకాశం

- మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల
- 60 వేల మంది ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్రకటించిన మైక్రోసాఫ్ట్
- భారత్, అమెరికా సహా నాలుగు దేశాల్లోని సిబ్బందికి అవకాశం
- ఏఐ విస్తరణతో పనితీరులో వస్తున్న పెను మార్పులే కారణమన్న సత్య నాదెళ్ల
- కెరీర్‌లో మార్పు కోరుకునే వారికి ఆర్థిక వెసులుబాటు కల్పించడమే లక్ష్యం
- సంస్థలో కొనసాగే వారికి సరికొత్త అవకాశాలు వస్తాయని వెల్లడి



ఆంధ్రప్రదేశ్‌కి ఆర్థిక సాయం అందించండి

- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలతో సీఎం చంద్రబాబు భేటీ
- నిర్మలా సీతారామన్‌కు సాయంపై సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- ఢిల్లీలో సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు
- రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుపైతో పాటు పలు అంశాలపై చర్చించారు
- తుపాను నష్టాలకు ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి
- నష్టానికి సంబంధించిన నివేదికలు ఇప్పటికే పంపామని వెల్లడి



అమరావతి :

ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి ఏపీకి అందాల్సిన ఆర్థిక సాయం, రాయలసీమ అభివృద్ధికి కీలకమైన హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై కీలక చర్చలు జరిపారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు సంబంధించి ఇప్పటికే సిద్ధం చేసిన ప్రతిపాదనలను కార్యరూపంలోకి తీసుకురావాలని నిర్మలా సీతారామన్‌ను సీఎం కోరారు.వరుస తుపాన్లు, ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న నష్టాలు, ఆర్థిక ఇబ్బందులను నిర్మలా సీతారామన్ దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. అర్నబ్, మురసు తుపాన్ల వల్ల జరిగిన నష్టంపై ఇప్పటికే కేంద్రానికి సమగ్ర వివరాలు పంపామని గుర్తు చేశారు. ఎల్‌నినో పరిస్థితుల కారణంగా తలెత్తిన సమస్యలను కూడా వివరించి ఏపీకి అవసరమైన ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. - మిగతా 2 లో

కోనసీమ ఓఎన్జీసీ బావి మంటలు అదుపులోకి!



- కోనసీమ జిల్లా రాజోలులో అదుపులోకి వచ్చిన ఓఎన్జీసీ గ్యాస్ బావి మంటలు
- దాదాపు 10 గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేసిన నిపుణులు
- తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో భారీ శబ్దంతో చెలరేగిన అగ్నికీలలు
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించిన సీఎం చంద్రబాబు
- పరిస్థితి అదుపులోకి రావడంతో ఊపిరి పీల్చుకున్న స్థానిక గ్రామాల ప్రజలు

ఏపీ వైపు దూసుకొస్తున్న 'అక్వాన్' తుపాను

- తీర ప్రాంతాలకు హెచ్చరిక!
- ఆగ్నేయ బంగాళాఖాతంలో అక్వాన్ తుపాను
- శుక్రవారం నెల్లూరు-తుని మధ్య తీరం దాటే సూచన
- తుపానుపై సీఎం చంద్రబాబు సమీక్ష, యంత్రాంగం అప్రమత్తం
- తీర ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

అమరావతి :

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను ఏపీ తీరం వైపు దూసుకొస్తోంది. ఆగ్నేయ, నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ తుపాను.. నేటి సాయంత్రానికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఎస్‌డీఎంఏ) వెల్లడించింది. శుక్రవారం (నవంబర్ 20) మధ్యాహ్నం నాటికి నెల్లూరు, తుని మధ్య తీరం దాటవచ్చని భావిస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 120-130 కిలోమీటర్ల - మిగతా 2 లో




తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే.. ఆత్మకథలో ఎందుకు రాయలేదు?



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సోనియా ఆత్మకథలో తెలంగాణ ఏర్పాటు ప్రస్తావన లేదన్న కేటీఆర్
- తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే సమాధానం చెప్పాలని డిమాండ్
- ఇది ప్రజల పోరాట ఫలితం.. సోనియా దయాభిక్ష కాదని స్పష్టీకరణ
- ఉద్యమ కాలం నాటి పాదయాత్రను గుర్తు చేసుకుంటూ పోస్ట్

హైదరాబాద్ :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీని లక్ష్యంగా చేసుకుని సూటి ప్రశ్న సంధించారు. సోనియా గాంధీ గుండెల్లో తెలంగాణ ఉంటే, ఆమె - మిగతా 2 లో



హైదరాబాద్‌లో రోడ్ల పండుగ


- హాజరుకానున్న 3000 మందికి పైగా దేశ, విదేశీ ప్రతినిధులు
- హైదరాబాద్‌లో ఇండియన్ రోడ్ కాంగ్రెస్ 85వ వార్షిక సదస్సు
- 19న ప్రారంభించనున్న సీఎం రేవంత్ , కేంద్ర మంత్రి గడ్కరీ
- తెలంగాణ సంస్కృతి, అభివృద్ధిని చాటేలా ప్రత్యేక ఏర్పాట్లు

హైదరాబాద్ :

భారత రహదారుల కాంగ్రెస్ (ఐఆర్‌సీ) 85వ వార్షిక సదస్సుకు హైదరాబాద్ నగరం వేదికైంది. ఈ నెల 19 నుంచి - మిగతా 2 లో

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఎన్వోసీ కోరిన రేవంత్ రెడ్డి

- సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ సీఎం
- గోదావరిపై నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్వోసీ ఇవ్వాలని ఛత్తీస్‌గడ్ సీఎం విష్ణుదేవ్ సాయిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు
- ఎన్వోసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు హామీ ఇచ్చారు
- ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



హైదరాబాద్ :

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాల వేగం పెంచింది. రెండు రోజుల క్రితం ప్రధాని నరేంద్ర మోదీతోనూ చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ దిల్లీ నుంచి నేరుగా రాయ్‌పూర్ వెళ్లి ఛత్తీస్‌గడ్ సీఎం విష్ణుదేవ్‌సాయితో భేటీ అయ్యారు. సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణానికి నిరభ్యంతర పత్రం ఇవ్వాలని ఛత్తీస్‌గడ్ సీఎంను రేవంత్ రెడ్డి కోరారు. ఎల్‌నినో పరిస్థితుల వల్ల తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని సీఎం వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇవ్వడంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతులకూ సహకరించాలని కోరారు.ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఛత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఎన్వోసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు హామీ ఇచ్చినట్లు తెలంగాణ సీఎంవో తెలిపింది. ఛత్తీస్‌గడ్ ముఖ్యమంత్రిని కలిసిన బృందంలో రేవంత్ రెడ్డితో పాటు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు ఉన్నారు. గోదావరి నదిపై నిర్మించిన సమ్మక్క సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలంటే - మిగతా 2 లో

సంపాదకీయం

అమెరికా ఎన్నికల్లో సాంస్కృతిక పోరాటాల్లేవ్ !



అమెరికాలో జరిగిన మధ్యంతర ఎన్నికలు 'తప్పులు సరిదిద్దుకోవటం'లో ప్రజాస్వామ్యానికున్న బలాన్ని చాటాయి. చాలామంది ఊహించినదాని కంటే ఎక్కువ మార్పునే అమెరికా ఓటర్లు చూపారు. అధ్యక్షుడు తాననుకున్నది చేయటానికి కాంగ్రెస్‌లో మెజారిటీ కీలకం. లేదంటే విదేశీ విధానాల్లో, రక్షణ, దేశ భద్రత విషయాలలో తప్ప ఎగ్జిక్యూటివ్ ఆదేశాల ఫలితాలు పరిమితంగా ఉంటాయి. తాజా ఎన్నికల తర్వాత ప్రతినిధుల సభలో డెమోక్రాటిక్ పార్టీ భారీ మెజారిటీ సాధించింది. సెనేట్‌లోనూ దాని ఆధిక్యం గణనీయంగా పెరిగింది. అధ్యక్షుడి రెక్కలు కత్తిరించారు ప్రజలు. అటు ప్రతినిధుల సభ, ఇటు సెనెట్ రెండింటి లోనూ అధికార పార్టీకి భారీ వ్యతిరేకత వ్యక్తమవటం చాలా అరుదు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత 1946, 1994, 2010లో మాత్రమే అలా జరిగింది.సరిహద్దుల్ని కట్టుదిట్టం చేసి, అక్రమ వలసల్ని ఆపుతారనే నమ్మకంతోనే ట్రంప్‌కి చాలామంది సంప్రదాయ డెమోక్రాట్ ఓటర్లు మద్దతిచ్చారు. కానీ దాన్ని క్రూరంగా, మానవ హక్కుల ఉల్లంఘనలా, ఆయా దేశాల్లో ఎన్నికైన ప్రభుత్వాధినేతల్ని అవమానించేలా మార్చి ట్రంప్ వ్యవహరించటం, వాచాలత్వాన్ని ప్రదర్శించటం అధిక శాతం అమెరికన్లకు ఆమోదయోగ్యం కాలేదు. అదేవిధంగా, ఇరాన్‌పై యుద్ధంతో అనుకున్న ప్రయోజనాలు నెరవేరకపోగా ఇంధన సంక్షోభాన్ని సృష్టించి, డీజిల్, గాసోలిన్ ధరలు పెరిగేట్టు చేసింది. అమెరికా విదేశాంగ విధానం ఆధారంగా ఆ దేశ ప్రజలు ఓటు వేయటం ప్రచ్ఛన్న యుద్ధకాలంలో కూడా అరుదు. కానీ, ఈసారి సుంకాలు, ఇరాన్ యుద్ధం పర్యవసానంగా స్థానికంగా ఇంధన ధరలు, ఇతర వ్యయాలు అధికమైనాయి. సగటు అమెరికన్లకు ఉపాధి అవకాశాలు పెరగకపోగా, వలసవిధానం అమలు తీరుతో రైతులు, చిన్నా పెద్దా సంస్థలు మానవ వనరులు దొరక్క ఇబ్బంది పడ్డాయి. వీటన్నింటికీ అధ్యక్షుడి అరాచక ధోరణే కారణమని ప్రజలు భావించారు. కంచుకోటల్లాంటి రాష్ట్రాల్లోనూ రిపబ్లికన్ పార్టీ ఓడింది. ఆఫ్రో అమెరికన్, లాటిన్ అమెరికన్ తొలిసారి గవర్నర్లుగా ఎన్నికయ్యారు. ఎనిమిది రాష్ట్రాల్లో రిపబ్లికన్‌లకు అనుకూలంగా 16 స్థానాలను ట్రంప్ పునర్విభజించినా కొత్త కాంగ్రెస్ సీట్లలో ప్రతి అయిదులో ఒకటి మాత్రమే రిపబ్లికన్లు గెలవగలిగారు. ప్రపంచ ప్రజాస్వామ్యానికి దిక్సూచిలాంటి తమ దేశం అప్రజాస్వామిక, భావోద్వేగ నిర్ణయాల బారిన పడటాన్ని సహించలేని అమెరికన్లు జాతి, మత, తెగ, వర్ణాలకు అతీతంగా ఏకమైనారు. తాము ఏ పార్టీకీ శాశ్వత ఓటర్లం కాదని, కొన్ని విలువలకి, తమ జీవితంలో బాగోగులకి అనుగుణంగా ఓటుని మార్చుకునే శక్తి ఉందని రుజువు చేశారు. ఇలా ఓటర్లు పార్టీ విధేయత కంటే విలువలు, ఉమ్మడి ప్రయోజనాలకి పెద్దపీట వెయ్యటం ప్రజాస్వామ్యం మనుగడకి, విజయానికి కీలకం. ఈ మధ్యంతర ఫలితాల తర్వాత రిపబ్లికన్ పార్టీ తిరిగి తన అంతర్గత ప్రజాస్వామ్యాన్ని సమీక్షించుకోవచ్చు. ట్రంప్ నీడ నుంచి పలువురు నేతలు బయటపడి ప్రజాస్వామ్యానికి కీలకమైన హేతుబద్ధతతో వ్యవహరించవచ్చు.ఈ ఎన్నికల్లో ఎటువంటి సాంస్కృతిక పోరాటాలూ లేవు. కేవలం అధ్యక్షుడి వ్యవహారశైలి వల్ల రోజువారీ జీవితంలో కష్టాలు పడుతున్నామన్న భావనే ప్రజల ఓటింగ్ సరళిని మార్చింది. టెక్సాస్, ఓహయో, జార్జియా లాంటి మితవాద రాష్ట్రాలన్నింటిలోనూ డెమోక్రాటిక్ పార్టీ ఘనవిజయం సాధించింది. ఫ్లోరిడాలో గవర్నరు ఎన్నికలో కేవలం 1.3శాతం ఓట్లతో డెమోక్రాట్లు ఓడారు. అమెరికన్ ప్రజల ఓటు డెమోక్రాటిక్ పార్టీలో వామపక్ష అతివాదులకు కాక, మధ్యేవాద, మితవాదులకి అనుకూలంగా పడింది. డెమోక్రాట్లు తమ పార్టీ బలాన్ని పెంచుకోవాలంటే ఈ మధ్యేవాద రాష్ట్రాలలో ప్రజలని ఆకట్టుకోవాలి. ఈ పరిస్థితి డెమోక్రాటిక్ పార్టీ భవిష్యత్తుకి, అమెరికన్ ప్రజాస్వామ్యానికి మంచి పరిణామం. అతివాదం, మితిమీరిన పక్షపాత ధోరణి, ద్వేష రాజకీయం స్థానంలో మితవాదం, మధ్యేమార్గం, ఇతర వర్గాలతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి బలపడే అవకాశం ఉంది.

ఏపీ వైపు దూసుకొస్తున్న 'అక్వాన్' తుపాను

మొదటిపేజీ తరువాయి - వేగంతో గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గాలి వేగం 145 కిలోమీటర్లకు చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఉదయం అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను గమనాన్ని అడిగి తెలుసుకున్నారు. సాయంత్రానికి తుపాను తీవ్రతపై మరింత స్పష్టత వస్తుందని అధికారులు సీఎంకు వివరించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విపత్తుల పట్ల ఆందోళన చెందకుండా, ప్రజలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా చూడాలన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు 'స్వర్ణ గ్రామ', 'స్వర్ణ వార్డు' సిబ్బంది ద్వారా నేరుగా సమాచారం అందించాలని సూచించారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలితే తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజలకు భరోసా ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

కోనసీమ ఓఎన్జీసీ బావి మంటలు అదుపులోకి!

మొదటిపేజీ తరువాయి - డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తీవ్ర కలకలం రేపిన ఓఎన్జీసీ గ్యాస్ బావి మంటలు ఎట్టకేలకు అదుపులోకి వచ్చాయి. రాజోలు నియోజకవర్గ పరిధిలోని ఒక గ్యాస్ డ్రిల్లింగ్ బావిలో మంగళవారం తెల్లవారుజామున భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. రంగంలోకి దిగిన ఓఎన్జీసీ నిపుణుల బృందం దాదాపు 10 గంటల పాటు నిరంతరాయంగా శ్రమించి మంటలను పూర్తిగా నియంత్రించింది.నవంబర్ 17 తెల్లవారుజామున సుమారు 4:30 గంటల ప్రాంతంలో ఈ గ్యాస్ వెల్ వద్ద అకస్మాత్తుగా భారీ శబ్దం వినిపించింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఆకాశాన్ని తాకేలా చెలరేగిన అగ్నికీలలను చూసి సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఓఎన్జీసీ అత్యవసర సాంకేతిక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. ప్రత్యేక పరికరాలు, నిపుణుల వ్యూహాలతో తీవ్రంగా శ్రమించి, మధ్యాహ్నం సమయానికి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ ప్రాంతంలో గ్యాస్ లీకేజీ తలెత్తిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే అప్రమత్తమైంది. ప్రమాద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, సమీప ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో యంత్రాంగం వేగంగా స్పందించి తగిన చర్యలు చేపట్టింది.దాదాపు 10 గంటల పాటు సాగిన ఆపరేషన్ విజయవంతమై, మంటలు పూర్తిగా ఆరిపోవడంతో పరిసర గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని, నిపుణులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అధికారులు స్పష్టం చేశారు.

తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే.. ఆత్మకథలో ఎందుకు రాయలేదు?

మొదటిపేజీ తరువాయి - రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' ఆత్మకథలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రస్తావన ఎందుకు లేదని నిలదీశారు. 'తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే' అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ దయాభిక్ష కాదని, అది తెలంగాణ ప్రజల పోరాట ఫలితమని కేటీఆర్ స్పష్టం చేశారు. తాజాగా ఆయన ఎక్స్ వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు తెలంగాణ ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. ఉద్యమంలో భాగంగా 2011 నవంబర్ 16 నుంచి 21 వరకు తాను చేపట్టిన పాదయాత్రకు 15 ఏళ్ల పూర్తయినట్లు తెలిపారు.ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపు మేరకు ఆరు రోజుల పాటు సాగిన ఆ పాదయాత్ర తనకు ఓ గొప్ప జ్ఞాపకమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఉద్యమ చరిత్రను ప్రస్తావిస్తూ, సోనియా గాంధీపై, కాంగ్రెస్‌పై ఆయన ఈ విమర్శలు చేసినట్లు స్పష్టమవుతోంది.

మోదీ చాలా 'టఫ్ మ్యాన్'

మొదటిపేజీ తరువాయి - ఈ భేటీలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాధినేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీని 'టఫ్ మ్యాన్' (చాలా గట్టి వాడు)గా అభివర్ణించారు. గతంలోనూ పలు అంతర్జాతీయ వేదికలపై మోదీ 'టఫ్ నెగోషియేటర్', తనకంటే చాలా బెటర్ అని ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.ఈ సమావేశంలో క్వాడ్ భాగస్వామ్యాన్ని ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన కూటమిగా ట్రంప్ అభివర్ణించారు. భవిష్యత్ సాంకేతికతకు దిశానిర్దేశం చేసేందుకు 85 మిలియన్ డాలర్ల నిధులతో ప్రత్యేక 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యాక్సిలరేటర్'ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా సముద్ర జలాల్లో నియంత్రణ సామర్థ్యాలను పెంచేందుకు నాలుగు దేశాలు కలిసి త్వరలోనే ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. రేర్ ఎర్త్ (అరుదైన ఖనిజాలు) ఉత్పత్తిని పెంచడంలో అమెరికాతో పాటు భారత్, జపాన్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రాబోయే 10 నెలల్లో తమకు అవసరమైన అన్ని వనరులు సమకూరుతాయని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు.ఇచైనా పర్యటనలో భాగంగా జిన్‌పింగ్, పుతిన్‌లతో త్రైపాక్షిక అణు చర్చలు జరిపి ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు ప్రయత్నిస్తానని ట్రంప్ వెల్లడించారు. ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌తో భేటీకి అవకాశం ఉందని, ఇరాన్ అణ్వాయుధాలు సాధించకుండా గట్టి నిఘా ఉంచామని తెలిపారు. మరోవైపు, ఎన్విడియా జాతీయ భద్రతా ప్రతిపాదనను స్వాగతిస్తూనే, ఇటీవల రాజీనామా చేసిన జెన్సన్ హువాంగ్ తిరిగి కంపెనీ సీఈవోగా బాధ్యతలు చేపడితే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు.

శబరిమలలో తిరుపతి తరహా మెగా ప్రాజెక్టు

మొదటిపేజీ తరువాయి - ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కేరళలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని విస్తృతంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. అయ్యప్ప భక్తులు శబరిమలలో దర్శనం ముగిసిన వెంటనే వెనుదిరగకుండా, రాష్ట్రంలోని ఇతర ప్రముఖ ఆలయాలను కూడా సందర్శించేలా ఒక ప్రత్యేక నెట్‌వర్క్‌ను రూపొందిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రణాళిక ద్వారా శబరిమలకు వచ్చే భక్తుల సంఖ్య సుమారు 50 శాతం మేర పెరిగే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.శబరిమల దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల కల్పనపై ప్రస్తుతం కొనసాగుతున్న మండల పూజా సీజన్ ముగిసిన తర్వాత ఒక ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే వృశ్చిక మాసం సీజన్ ప్రారంభానికి ముందే అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశామని, పంబ, సన్నిధానంలలో స్వయంగా సమీక్షలు నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు.మరోవైపు, కొచ్చి విమానాశ్రయంలోని డొమెస్టిక్ అరైవల్ టెర్మినల్ సమీపంలో 5,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ భక్తులకు ఎంతో ఉపయుక్తంగా మారనుంది. ఇక్కడ శబరిమలకు నేరుగా వెళ్లే కేరళ ఆర్టీసీ బస్సుల కోసం ప్రత్యేక బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ బస్సు సర్వీసులను కూడా ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు.దీంతో పాటు డిమాండ్‌కు అనుగుణంగా చార్టర్డ్ బస్సులు, హెలికాప్టర్ బుకింగ్ కౌంటర్, ట్రావెన్‌కోర్ దేవస్వోం బోర్డు హెల్ప్ డెస్క్, ప్రసాదం కూపన్ కౌంటర్లను ఇక్కడ అందుబాటులో ఉంచారు. వీటితో పాటు ప్రీపెయిడ్ ట్యాక్సీ బుకింగ్, శాకాహార భోజన శాల, ఎయిర్ కండిషన్డ్ విశ్రాంతి గదులు, ఉచిత వైఫై, విమానాల రాకపోకలను ఎప్పటికప్పుడు తెలియజేసే ఫ్లైట్ ఇన్ఫర్మేషన్ డిస్‌ప్లే వ్యవస్థను కూడా భక్తుల కోసం ఏర్పాటు చేశారు. దేశ, విదేశాల నుంచి విమానాల్లో వచ్చే అయ్యప్ప భక్తులకు ఈ కేంద్రం ద్వారా ప్రయాణం మరింత సులభతరం కానుంది.

పోటీ కాదు, సహకారమే మన భవిష్యత్తు

మొదటిపేజీ తరువాయి - భవిష్యత్తును పోటీతో కాకుండా సహకారంతో తీర్చిదిద్దుకోవడం చాలా అవసరమన్నారు. రాబోయే సంవత్సరాల్లో 'వికసిత భారత్ 2047', 'ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045' మన ఉమ్మడి ఆకాంక్షలను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.గత కొన్నేళ్లుగా తమ 'యాక్ట్ ఈస్ట్' విధానం భారత్-ఆసియాన్ సంబంధాలకు కొత్త ఊపునిచ్చిందని మోదీ తెలిపారు. తమ భాగస్వామ్యం కేవలం సాంస్కృతిక వారసత్వానికే పరిమితం కాకుండా, డిజిటల్, రక్షణ, అంతరిక్షం వంటి కొత్త రంగాల్లోకి విస్తరిస్తోందని వివరించారు. 2014 నుంచి ప్రజా సంబంధాలను బలోపేతం చేసేందుకు 100కు పైగా కార్యక్రమాలు చేపట్టామని, 250 క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులు ప్రారంభించామని, 10,000కు పైగా స్కిల్ బిల్డింగ్ స్కాలర్‌షిప్‌లు అందించామని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రపంచం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోందని, శాంతి, స్థిరత్వం గతంలో కంటే ఇప్పుడు ఎంతో అవసరమని మోదీ అన్నారు. ఈ నేపథ్యంలో 'మన భవిష్యత్తును కలిసి నిర్మించుకుందాం' అనే ఈ ఏడాది సదస్సు థీమ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఈ సందర్భంగా, సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ రొమాల్డెజ్ మార్కోస్ జూనియర్‌కు మోదీ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఎన్వోసీ కోరిన రేవంత్ రెడ్డి



మొదటిపేజీ తరువాయి - ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి ఎన్వోసీ కీలకంగా మారింది. ప్రాజెక్టులో నీటిని పూర్తి స్థాయిలో నిల్వ చేసినప్పుడు బ్యాక్ వాటర్ కారణంగా ఛత్తీస్ గఢ్ పరిధిలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశాలున్నాయన్నది ఆ రాష్ట్ర అభ్యంతరం. గతంలోనూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని కలిసి ప్రాజెక్టు వివరాలను వివరించి ఎన్వోసీ కోరారు.సమ్మక్క సాగర్ ప్రాజెక్టును మొదట కాంతనపల్లి వద్ద ప్రతిపాదించినప్పుడు ఆ ప్రాంతంలో 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. భద్రతా మౌలిక సదుపాయాలతో పాటు 17 ఆదివాసీ గ్రామాలపై ప్రభావం పడుతుందని గుర్తించడంతో ముంపును తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని తుపాకులగూడెంకు మార్చారు. ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనం ప్రకారం పూర్తి స్థాయి నీటి మట్టం వద్ద ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాలు ముంపునకు గురి కానుంది. భారీ వరదల సమయంలోనూ ప్రభావిత ప్రాంతం వంద ఎకరాలకు మించదు. ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జులై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించింది. అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన రూ.9 కోట్ల 88లక్షలను తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్‌లోనే చెల్లించింది.ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. పూర్తి స్థాయి నీటి మట్టం వద్ద దీని నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలు. కరవు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలకు గోదావరి జలాలను వినియోగించాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను వినియోగించుకుని ఎస్సారెస్పీ రెండో దశ కింద సుమారు నాలుగు లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టును స్థిరీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రామప్ప-పాకాల లింక్ కెనాల్ ద్వారా మరో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రణాళిక రూపొందించారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి ఎన్వోసీ పొందితే సమ్మక్క సాగర్ నుంచి అనేక ప్రయోజనాలు పొందవచ్చని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.

మణుగూరులో వరుస ప్రకంపనలు


మొదటిపేజీ తరువాయి - వివరాల ప్రకారం.. మల్లేపల్లి ఓపెన్ కాస్ట్ గని సమీపంలో ఉదయం 11:28 గంటల సమయంలో మొదటిసారి ప్రకంపనలు వచ్చాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే, అంటే 11:40 గంటల ప్రాంతంలో మరోసారి భూమి కంపించింది. మణుగూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలైన రాజుపేట, విఠల్‌రావు నగర్, పీకే-1, బాపనకుంట, కొత్త కొండాపురంలలో ఈ ప్రకంపనల ప్రభావం స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా భూగర్భ గనులకు సమీపంలో ఉండే శివలింగపురంలో వరుసగా మూడుసార్లు భారీ శబ్దాలు వినిపించాయని, ఇళ్ల పైకప్పులు కూడా తీవ్రంగా కంపించాయని స్థానికులు చెబుతున్నారు.సాధారణంగా సింగరేణి కాలరీస్ పరిధిలోని ఓపెన్ కాస్ట్ గనుల్లో బ్లాస్టింగ్ ప్రక్రియ ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో జరుగుతుంటుంది. ఆ సమయంలో వచ్చే ప్రకంపనలు, శబ్దాలకు స్థానికులు అలవాటు



పడ్డారు. అయితే, మంగళవారం ఉదయం వేళల్లోనే ఈ భారీ శబ్దాలు రావడం, భూమి కంపించడంతో ఇది సింగరేణి బ్లాస్టింగా లేక సహజంగా సంభవించిన భూకంపమా అనే దానిపై ప్రజల్లో తీవ్ర అయోమయం నెలకొంది.ఈ ప్రకంపనల తీవ్రత, భూకంప కేంద్రానికి సంబంధించి అధికారిక సమాచారం ఇంకా వెలువడలేదు. మణుగూరు పరిసరాల్లో స్థానికంగా రిక్టర్ స్కేలు కొలిచే వ్యవస్థలు అందుబాటులో లేవు. మరోవైపు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సీఎస్) అధికారిక పోర్టల్‌లో కూడా సాయంత్రం వరకు ఈ ప్రకంపనలకు సంబంధించిన డేటా నమోదు కాలేదు.భౌగోళికంగా గోదావరి లోయ పరివాహక ప్రాంతాల్లోని ప్రాచీన ఫాల్ట్ లైన్స్ కారణంగా అప్పుడప్పుడు స్వల్ప ప్రకంపనలు నమోదు కావడం సహజమేనని నిపుణులు చెబుతుంటారు. గతంలో 2026 జూన్ నెలలో కూడా మణుగూరు పరిసరాల్లో 3.8 తీవ్రతతో భూకంపం నమోదైంది. ప్రస్తుత ఘటనపై స్పష్టత కోసం స్థానిక ప్రజలు సింగరేణి యాజమాన్యంతో పాటు జిల్లా అధికార యంత్రాంగం, సిస్మాలజీ విభాగం నుంచి వచ్చే అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.

హైదరాబాద్‌లో రోడ్ల పండుగ

మొదటిపేజీ తరువాయి - నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి 3,000 మందికి పైగా రోడ్ ఇంజినీర్లు, అధికారులు, మౌలిక సదుపాయాల నిపుణులు హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సదస్సును ప్రారంభించనుండగా, కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కూడా ప్రసంగిస్తారు.ఈ భారీ కార్యక్రమానికి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం తెలిపారు. హైటెక్స్‌లో జరిగే ఈ సదస్సులో భాగంగా దాదాపు 400 ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. "హైదరాబాద్‌కు వచ్చే అతిథులను ఎంతో ఆత్మీయంగా స్వాగతిస్తాం. ఈ సదస్సుకు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి గొప్ప అనుభూతిని పంచాలనుకుంటున్నాం. 'రైజింగ్ తెలంగాణ' కింద, బలమైన సాంస్కృతిక మూలాలున్న ఒక ఆధునిక రాష్ట్రం భవిష్యత్ రహదారులను ఎలా నిర్మిస్తోందో గర్వంగా ప్రపంచానికి చూపిస్తాం" అని మంత్రి కోమటిరెడ్డి వివరించారు.ఈ సదస్సులో భాగంగా ఏర్పాటు చేసే టెక్నికల్ ఎగ్జిబిషన్‌ను నవంబర్ 18న ప్రారంభించనున్నారు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వం, కీలకమైన మౌలిక సదుపాయాలు, రోడ్డు ప్రాజెక్టులను ప్రదర్శించేందుకు ప్రత్యేకంగా 'రామప్ప టెంపుల్ పెవిలియన్' ఏర్పాటు చేయడం విశేషం. ప్రతినిధుల కోసం వసతి, రవాణా, ఆతిథ్యం విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వారికి హైదరాబాదీ వంటకాల రుచులను అందించడంతో పాటు, సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు. సదస్సు ముగిసిన తర్వాత నవంబర్ 22న ప్రతినిధుల కోసం ప్రత్యేక పర్యటనలు ఏర్పాటు చేశారు.1934లో ఏర్పాటైన ఇండియన్ రోడ్ కాంగ్రెస్,



దేశంలోని హైవే ఇంజినీర్ల అత్యున్నత సంస్థ. రోడ్లు, వంతెనల ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణకు సంబంధించిన ప్రమాణాలు, మార్గదర్శకాలను అభివృద్ధి చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

కెరీర్‌లో ఇది మంచి అవకాశం

మొదటిపేజీ తరువాయి - ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఇటీవల ప్రకటించిన భారీ వాలంటరీ ఎగ్జిట్ (స్వచ్ఛంద నిష్క్రమణ) ప్యాకేజీల వెనుక ఉన్న అసలు కారణాలను సంస్థ సీఈవో సత్య నాదెళ్ల స్పష్టం చేశారు. ఓ పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో వస్తున్న పెను మార్పుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులు తమ కెరీర్‌పై పూర్తి నియంత్రణ కలిగి ఉండేందుకే ఈ ప్యాకేజీలను ఆఫర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ వర్క్‌ఫోర్స్‌లో సుమారు 27 శాతం మందికి, అంటే దాదాపు 60 వేల మంది ఉద్యోగులకు ఈ స్వచ్ఛంద విరమణ ఆఫ్షన్‌ను అందుబాటులోకి తెచ్చింది. భారత్, అమెరికా, కెనడా, బ్రిటన్ దేశాల్లోని ఉద్యోగులకు ఈ ప్యాకేజీలను అందించారు. సాంకేతిక రంగంలో వస్తున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా సంస్థను తీర్చిదిద్దే క్రమంలోనే ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది.ఈ అంశంపై సత్య నాదెళ్ల సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తృతితో ఉద్యోగాలు చేసే విధానం, సంస్థలో అవసరమైన సిబ్బంది సంఖ్య పూర్తిగా మారుతున్నాయని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కొత్త ఉద్యోగావకాశాలు వచ్చినప్పటికీ, వాటి స్వభావం ఇప్పటికంటే భిన్నంగా ఉంటుందని వివరించారు. మైక్రోసాఫ్ట్ లోపల అయినా, వెలుపల అయినా ఉద్యోగులు కొత్త నైపుణ్యాలను నేర్చుకుని ఎదిగేలా ప్రోత్సహించడమే కంపెనీ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.సంస్థలో ఎలాంటి మార్పు లేకుండా ఒకే స్థాయి లేదా ఒకే రోల్‌లో ఆగిపోయామని భావించే ఉద్యోగులకు స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే అవకాశం కల్పించడానికే ఈ ఎగ్జిట్ ఆఫర్లను తెచ్చినట్లు సత్య నాదెళ్ల స్పష్టం చేశారు. సంస్థ వెలుపల తమ భవిష్యత్తును వెతుక్కోవాలనుకునే



వారికి ఈ ప్యాకేజీలు ఆర్థికంగా అండగా నిలుస్తాయని తెలిపారు. ఒక సాధారణ ఉద్యోగిగా కెరీర్ ప్రారంభించి సీఈవో స్థాయికి చేరిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, ఎదుగుదల లేకుండా ఒకే పాత్రలో స్థిరపడిపోవడాన్ని తాను వ్యక్తిగతంగా కూడా ఇష్టపడనని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, సంస్థలోనే కొనసాగే ఉద్యోగులకు భవిష్యత్తులో మెరుగైన, సరికొత్త అవకాశాలను సృష్టించేందుకు కూడా ఈ ప్రక్రియ దోహదపడుతుందని కంపెనీ భావిస్తోంది

పిడుగురాళ్లలో ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులకు ఘన సత్కారం

– ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన దివ్వెల శ్రీనివాసరావు.



పల్నాడు జిల్లా సీమ రత్నం న్యూస్ నవంబర్17 జిల్లా ప్రతినిధి కే శ్రీనివాస్ : పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులను వారి వద్దకే వెళ్లి మర్యాదపూర్వకంగా చిరు సత్కారం నిర్వహించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆకర్షణగా నిలిచిన పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం న్యాయ సలహా కమిటీ చైర్మన్ దివ్వెల శ్రీనివాసరావు , తన ప్రత్యేక చొరవతో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను అభినందిస్తూ, ఆర్యవైశ్య సమాజం ఐక్యతకు, అభివృద్ధికి ప్రజాప్రతినిధులు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సీనియర్ నాయకులు వంకాయల కృష్ణ , పిడుగురాళ్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు చలువాది చంద్రశేఖర్ పాల్గొన్నారు. ముందుగా మున్సిపల్ వైస్ చైర్మన్, పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి, టీడీపీ నాయకులు జులకంటి సురేష్ ని సత్కరించారు. అనంతరం 25వ వార్డు కౌన్సిలర్, పల్నాడు జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు గొంట్ల శ్రీను (పాండురంగ శ్రీను) ని, 27వ వార్డు టీడీపీ కౌన్సిలర్ గోళ్ళ కిరణ్ ని, 29వ వార్డు బీజేపీ కౌన్సిలర్ బొడ్డు రామకోటమ్మ ని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. పిడుగురాళ్ల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్ష మరియు కోశాధికారి లను ఘనంగా సత్కరించిన పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం న్యాయ సలహా కమిటీ చైర్మన్ దివ్వెల శ్రీనివాసరావు పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడు రోడ్డులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కార్యాలయంలో దేవస్థానం అధ్యక్షులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ గౌరవ అధ్యక్షులు మరియు సేవకు ప్రతిరూపం అయిన గుండా రామారావు ను మరియు దేవస్థానం కోశాధికారి ఆత్మకూరి రాంబాబు లను ఘనంగా దివ్వెల శ్రీనివాసరావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు కట్టమూరి శంకరరావు గుండా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి మున్సిపాలిటీ 14వ వార్డ్

కౌన్సిలర్ చుక్కపల్లి నారాయణస్వామికి అభినందనలు



సత్తెనపల్లిసీమ రత్న న్యూస్ నవంబర్17. పల్నాడు జిల్లా ప్రతినిధి కే శ్రీనివాస్ : పల్నాడు జిల్లా .సత్తెనపల్లి మున్సిపల్ కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలుపొందిన14వ వార్డ్ కౌన్సిలర్ చుక్కపల్లి నారాయణస్వామి కి అభినందనలు తెలియజేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముసులూరి వెంకటరావు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధరువూరి నాగేశ్వరరావు. ఏఐటి యు సి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్. మాజీకరణం గురు ప్రసాద్. గురజాల సరోజిని. జుబేర్ మేస్త్రి. ముసులూరి శివ. రాజ్యం. కంబాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఫోన్ కాల్‌తో స్పష్టమైన సమాచారం! రైతులు,

భూయజమానులను ప్రాజెక్ట్ బృందాలతో అనుసంధానిస్తున్న రైతు హెల్ప్‌లైన్


అనంతపురం, ఆంధ్రప్రదేశ్, నవంబర్ 17, సీమ రత్నం న్యూస్ : దేశంలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ ప్రసార మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎంతో కీలకంగా మారింది. అయితే విద్యుత్ ప్రసార లైన్ల కారిడార్ల పరిధిలో వ్యవసాయ భూములు ఉన్న రైతులకు నిర్మాణ పనులు, భూమి వినియోగం, పరిహారం, పంట నష్టం, టవర్ల ఏర్పాటు, ప్రాజెక్ట్ కార్యకలాపాలకు సంబంధించి అనేక సందేహాలు తలెత్తుతుంటాయి. రైతులకు పరిహారం అందడం ఎంత ముఖ్యమో, సరైన సమయంలో స్పష్టమైన సమాచారం అందడం కూడా అంతే ముఖ్యం. సరైన సమాచారం లేకపోవడం, మధ్యవర్తులపై ఆధారపడాల్సి రావడం కొన్నిసార్లు రైతుల ఆందోళనలకు కారణమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు, ప్రాజెక్ట్ బృందాలకు మధ్య నేరుగా సమాచార మార్పిడి జరిగే వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ అవసరాన్ని గుర్తించిన రెసోనియా సంస్థ రైతులు, భూయజమానులు తమ సందేహాలను నేరుగా సంస్థ దృష్టికి తీసుకెళ్లేందుకు టోల్ ఫ్రీ రైతు హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. ప్రాజెక్టులకు సంబంధించిన సమాచారాన్ని సులభంగా అందించడం, సందేహాలకు స్పష్టత కల్పించడం, ప్రభావిత గ్రామీణ ప్రజలకు ప్రాజెక్ట్ బృందాలతో నేరుగా అనుసంధానం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.ఈ హెల్ప్‌లైన్ ద్వారా భూమికి సంబంధించిన పరిహారం, పంట నష్టం, విద్యుత్ ప్రసార టవర్ల నిర్మాణం, ప్రాజెక్ట్ పనులు, ఇతర సంబంధిత అంశాలపై రైతులు తమ సందేహాలను తెలియజేయవచ్చు. నిర్మాణ పనులు, పరిహారం ప్రక్రియలకు సంబంధించి సకాలంలో సమాచారం అందడం వల్ల రైతుల్లో అనిశ్చితి తగ్గుతుంది. ప్రాజెక్ట్ అవసరాలను అర్థం చేసుకోవడంతో పాటు తమ సందేహాలకు సమాధానాలు పొందేందుకు, సమస్యలను సంబంధిత బృందాల



దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ హెల్ప్‌లైన్ ఉపయోగపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించిన సమాచారం వివిధ మార్గాల ద్వారా చేరుతుంటుంది. అయితే సందేహాలు వచ్చినప్పుడు ఎవరిని సంప్రదించాలి? తమ సమస్యలను ప్రాజెక్ట్ అధికారులకు ఎలా తెలియజేయాలి? అనే విషయాలపై కొంతమంది రైతులకు స్పష్టత ఉండకపోవచ్చు. ఇలాంటి సమాచార లోటును తగ్గించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ ఒక సాధారణ సంప్రదింపు మార్గంగా ఉపయోగపడుతుంది. రైతులు తమ ప్రశ్నలను నేరుగా తెలియజేయవచ్చు. అదే సమయంలో క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సంస్థ తెలుసుకుని సంబంధిత బృందాలతో సమన్వయం చేసుకునే అవకాశం ఉంటుంది. రైతుల సమస్యలు నేరుగా సంబంధిత బృందాలకు చేరినప్పుడు వాటిని పరిశీలించి అవసరమైన సమాచారం అందించడంతో పాటు తగిన తదుపరి చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. విద్యుత్ ప్రసార మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల విజయవంతమైన అమలుకు రైతులు, స్థానిక ప్రజలు, జిల్లా యంత్రాంగం, రెవెన్యూ అధికారులు, నిర్మాణ సంస్థలు సహా పలువురు భాగస్వాముల సహకారం అవసరం. రైతులకు అనుకూలమైన సమాచార వ్యవస్థ అపోహలను నివారించడంతో పాటు అనవసర వివాదాలు తలెత్తకుండా సహాయపడుతుంది. ముఖ్యంగా మధ్యవర్తులపై ఆధారపడకుండా భూయజమానులు తమ సందేహాలు, సమస్యలను నేరుగా తెలియజేసే అవకాశం కల్పిస్తుంది.ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను గుర్తించిన అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో రెసోనియా సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ రైతు హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. విద్యుత్ ప్రసార లైన్ల నిర్మాణానికి సంబంధించి రైతుల్లో ఉన్న సందేహాలు, సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా పరిహారానికి సంబంధించిన అంశాలతో పాటు ప్రాజెక్ట్ సంబంధిత ఇతర సందేహాల నివృత్తి కోసం రైతులు 1800 309 4401 నంబర్‌కు కాల్ చేయాలని ఆయన సూచించారు. రెసోనియా సంస్థ చేపట్టిన ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ, విద్యుత్ ప్రసార టవర్ల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో రైతులకు అనేక సందేహాలు ఉంటాయని, వాటికి సకాలంలో స్పష్టత లభించడం అవసరమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ప్రసార ప్రాజెక్టులు ముందుకు సాగుతున్న నేపథ్యంలో ప్రజలతో నేరుగా సంబంధాలు, సకాలంలో సమాచారం, సమస్యలపై తక్షణ స్పందన రైతులకు, ప్రాజెక్ట్ బృందాలకు మధ్య విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయగలవు. రైతులకు ఒక్క ఫోన్ కాల్‌తో సరైన సమాచారం పొందడం, నేరుగా సంబంధిత బృందాలతో మాట్లాడటం, ప్రాజెక్ట్ అభివృద్ధి ప్రక్రియపై మరింత అవగాహన, నమ్మకం పెంపొందించుకోవడం సాధ్యమవుతుంది.

కాజీ పురం సర్పంచ్ అభ్యర్థిగా

మూడెద్దుల ఆదిలక్ష్మి నామినేషన్ దాఖలు



చిప్పగిరి, నవంబర్ 17, సీమ రత్నం న్యూస్ : చిప్పగిరి మండలం ఖాజీపురం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మూడెద్దుల ఆదిలక్ష్మి వంగళవారం గుమ్మనూరు సచివాలయ అధికారులకు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా మూడెద్దుల ఆదిలక్ష్మి, భర్త నాగరాజు మాట్లాడుతూ.. తమను గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే ఖాజీపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీలతోపాటు తాగునీటి సమస్య పరిష్కారం చేస్తానన్నారు. సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారం చేస్తానని, ఒక్కసారి గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని ఖాజీపురం గ్రామ ప్రజలకు, మహిళలకు విజ్ఞప్తి చేశారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

– సమావేశంలో మాట్లాడుతున్న కొత్తపల్లి సత్యనారాయణ .







పత్తికొండ, నవంబర్ 17, సీమ రత్నం న్యూస్ : నేటి కాలంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని శాంతి టాలెంట్ హై స్కూల్ వ్యవస్థాపకులు కొత్తపల్లి సత్యనారాయణ, ప్యానల్ న్యాయవాదులు సూరజ్ నబి, శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శాంతి టాలెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వించే విధంగా ముందుకు సాగాలన్నారు. ఆడపిల్లల పట్ల మర్యాదగా వ్యవహరించి వారిని గౌరవించాలని లేదంటే ఫోక్సో చట్టం కింద శిక్షార్హులవుతారని తెలిపారు. మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు నాగరాజు, హమీద్, రహంతుల్లా, భారతి, జోష్ణ, లోకాదాలత్ క్లర్క్ రాఘవేంద్ర విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవనబండ నలకదొడ్డి గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం

– SMAE--ATMA పథకం కింద రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహణలి.



పత్తికొండ రూరల్, నవంబర్ 17, సీమ రత్నం న్యూస్ : పత్తికొండ మండలంలోని నలకదొడ్డి మరియు దేవనబండ గ్రామాలలో పోలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా నలకదొడ్డి గ్రామంలో SMAE--ATMA ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది SMAE--ATMA పథకం కింద జిల్లా శిక్షణ సమన్వయకర్త, జిల్లా వనరుల కేంద్రం (DRC), కర్నూలు వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

కార్యక్రమానికి హాజరైన అధికారులు

1. శ్రీ వెంకటేశ్వర్లు గారు -- ADA, DRC, కర్నూలు.
2. శ్రీ ఎం.వెంకటరంగారెడ్డి గారు -- AO, DRC, కర్నూలు.

ఏ. వెంకట రాముడు AO,పత్తికొండ

రియాజ్ బాషా,శ్రీనాథ్

ఏఈఓలు (AEOs) మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు భార్గవి, అనిల్ కుమార్ (VAAs) సమన్వయంతో రైతులకు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది.

రైతులకు వివరించిన ముఖ్యమైన అంశాలు

1. ఎరువుల వినియోగం మరియు యాజమాన్యం:

– డీఏపీ (DAP), యూరియా (UREA), పొటాష్ (POTASH) ఎరువుల ప్రాముఖ్యత, వాటి సరైన వినియోగం గురించి వివరించడం జరిగింది.

– పంట పొలా ల్లో క్షేత్రస్థాయిలో గమ నించిన పరిస్థితులు, ఎరువుల వినియో గంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగింది.





– నానో యూరియా (Nano Urea), నానో డీఏపీ (Nano DAP) వినియోగం, వాటి ప్రాముఖ్యత గురించి అవ గాహన కల్పించడం జరిగింది.

– డీఏపీకి ప్రత్యామ్నాయంగా ఎన్‌పీకే (NPK), సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (SSP) ఎరువుల వినియోగం మరియు వాటి ప్రయోజనాలను వివరించడం జరిగింది.

– పంట అవసరాలను బట్టి సరైన ఎరువులను, సరైన మోతాదులో, సరైన సమయంలో వినియోగించాలని సూచించడం జరిగింది.

2. భూసార పరిరక్షణ:

– భూసార పరీక్షలు చేయించడం మరియు భూసార ఆరోగ్య కార్డు (Soil Health Card) ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.

– భూసార ఆరోగ్య కార్డు ఆధారంగా ఎరువులను వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయడం జరిగింది.

– సూక్ష్మ పోషకాల (Micronutrients), పచ్చిరొట్ట ఎరువులు (Green Manures), జీవ ఎరువుల (Bio-fertilizers) వినియోగం గురించి వివరించడం జరిగింది.

3. పంటల యాజమాన్య పద్ధతులు:

– మిశ్రమ పంటలు (Mixed Cropping), పంట మార్పిడి (Crop Rotation) విధానాల ప్రాముఖ్యతను వివరించడం



జరిగింది.

– కలుపు మొక్కల నివారణ మరియు సమర్థవంతమైన కలుపు యాజమాన్య పద్ధతులను తెలియజేయడం జరిగింది.

– మల్చింగ్ (Mulching) విధానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది.

– PMDS (Pre-Monsoon Dry Sowing) మరియు ప్రకృతి వ్యవసాయం (APCNF) పద్ధతుల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

4. నీటి యాజమాన్యం మరియు పర్యావరణ పరిరక్షణ:

– నీటి సమర్థవంతమైన వినియోగం మరియు నీటి సంరక్షణ పద్ధతులను వివరించడం జరిగింది.

– నీటి నిల్వ కోసం నీటి కుంటలు (Water Harvesting Pits) తవ్వుకోవాలని సూచించడం జరిగింది.

– సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా నాణ్యమైన దిగుబడిని పొందడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేయడం జరిగింది.

– పంట అవశేషాలను కాల్చకుండా పర్యావరణహిత పద్ధతులను పాటించడం ద్వారా గాలి కాలుష్యాన్ని తగ్గించాలని సూచించడం జరిగింది. రైతులందరూ భూసార ఆరోగ్య కార్డు మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించాలని అధికారులు సూచించారు. అవసరానికి మించి రసాయన ఎరువులు మరియు పురుగుమందులను వినియోగించకుండా, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను పాటించాలని తెలియజేశారు. ఈ విధానాలను ఆచరించడం ద్వారా నేల సారాన్ని పెంపొందించుకోవడంతో పాటు, సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని, పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని మరియు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులతో పాటు అధిక దిగుబడిని సాధించవచ్చని రైతులకు వివరించడం జరిగింది.

టీడీపీ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ ను

ఘనంగా సన్మానించిన టీడీపీ లో చేరిన నాలుగు


గ్రామాల నాయకులు, కార్యకర్తలు


ఎమ్మిగనూరు టౌన్, నవంబర్ 16,(సీమరత్నం న్యూస్) : కర్నూలు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ ను మంగళవారం టీడీపీలోకి చేరిన నాలుగు గ్రామాల నాయకులు, కార్యకర్తలు గజమాలలు, శాలువా లతో ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ లో చేరిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ లోకి చేరిన నాలుగు గ్రామాల నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే నాయకత్వంపై నమ్మకంతో పెద్ద సంఖ్యలో దాదాపు 120 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారని, చేరిన ప్రతి నాయకుడు, కార్యకర్తలు రేపు జరుగబోవు పంచాయతీ ఎన్నికలు లో సైనికుడిలా పనిచేసి, కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కూటమి ప్రభుత్వం లో, ఎమ్మెల్యే డా. బివి. జయ నాగేశ్వర్ రెడ్డి నాయకత్వం లో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేలా కృషి చేస్తామన్నారు.

ఎమ్మిగనూరు లో వైసీపీకి మరో భారీ షాక్

– టీడీపీలోకి వలసల వెల్లువ

– నాలుగు గ్రామాల నుండి వైసీపీ నుండి భారీగా చేరికలు.





ఎమ్మిగనూరు టౌన్, నవంబర్ 16,(సీమరత్నం న్యూస్) : ఎమ్మిగనూరు లో వైసీపీకి మరో భారీ షాక్ తగిలింది.ఎమ్మిగనూరు లో వైసీపీకి మరో భారీ షాక్! టీడీపీలోకి వలసల వెల్లువ.నాలుగు గ్రామాల నుండి వైసీపీ నుండి భారీగా చేరికలు, మంగళవారం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి సమక్షంలో కలుగొట్ల, గాజులదిన్నె, పెద్ద నెలటూరు, నాగలదిన్నె గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బి.వి జయనాగేశ్వర్ రెడ్డి వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే నాయకత్వంపై నమ్మకంతో పెద్ద సంఖ్యలో దాదాపు 120 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి.వైసీపీ నుండి టీడీపీ లో చేరిన వారు ఎమ్మిగనూరు మండలం,కలుగొట్ల గ్రామం నుండి కారం నాగేష్ గౌడ్, ఆది శేషు గౌడ్, చిన్న ఉరుకుందు, నరసప్ప, వీర గోవింద్ గౌడ్, చిన్న నాగేష్ లు, గోనెగండ్ల మండలం,గాజులదిన్నె గ్రామం నుండి చంద్ర, రత్నమయ్య, కర్రెన్న, సోమన్న తదితరులు, గోనెగండ్ల మండలం,పెద్ద నెలటూరు గ్రామం నుండి కనకవేటి రామకృష్ణారెడ్డి, కె. పరమేష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లు, నందవరం మండలం, నాగలదిన్నె గ్రామం నుండి డి. ఖాసీం, స్వామి, గణేష్, చాంద్, రాజు, ఎర్రన్న, కాశీనాథ్ తదితరులు తెలుగుదేశం పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. బివి. జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా పార్టీ లో చేరిన వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, టీడీపీ లో చేరారని తెలిపారు. చేరిన ప్రతి ఒక్కరు రేపు జరిగే పంచాయతీ ఎన్నికలు లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే డా. బివి. జయ నాగేశ్వర్ రెడ్డి చేస్తున్న గ్రామాల అభివృద్ధి కి ఆకర్షితులై టీడీపీ లో చేరామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో మా గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి పనులు లేనందున, మా గ్రామాభివృద్ధి లక్ష్యంగా పార్టీ లో చేరామని తెలిపారు.

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల సర్పంచ్ , వారు

సభ్యుల 2వ సాధారణ ఎన్నికలు మూడు దశల్లో ఎన్నికలు.



అమరావతి, నవంబర్ 17, సీమ రత్నం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ జారీ చేసిన G.O.RT.No. 1125 (తేదీ: 17-11-2026) ఎన్నికల వివరాలు: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల సర్పంచ్ మరియు వార్డు సభ్యుల 2వ సాధారణ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతాయి. పోలింగ్ తేదీలు: నవంబర్ 26, 2026, నవంబర్ 29, 2026 మరియు డిసెంబర్ 2, 2026 తేదీలలో పోలింగ్ నిర్వహిస్తారు. వేతనంతో కూడిన సెలవు: ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ రంగ సంస్థలు, వాణిజ్య మరియు పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ఆయా పోలింగ్ రోజులలో వేతనంతో కూడిన స్థానిక సెలవు (Paid Holiday) ప్రకటించాలని యాజమాన్యాలను ప్రభుత్వం కోరింది. ప్రత్యామ్నాయ పనిదినం: ఉత్పత్తి లక్ష్యాలకు (Production targets) ఆటంకం కలగకుండా ఉండేందుకు, ఈ సెలవుకు బదులుగా మరొక సెలవు రోజును పనిదినంగా మార్చుకునే వెసులుబాటును యాజమాన్యాలకు కల్పించారు. 3 గంటల వెసులుబాటు: ఒకవేళ పూర్తి రోజు సెలవు ఇవ్వడం సాధ్యం కాకపోతే, పోలింగ్ సమయాల్లో ఉద్యోగులు ఓటు వేయడానికి వీలుగా కనీసం 3 గంటల పాటు అనుమతి (Time off) ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది.

కష్టకాలంలో అండగా నిలిచిన గ్రామానికి - తిరిగి సేవ చేయాలనే సంకల్పం!

- పదవి లేకున్నా ప్రజల మధ్యే ప్రస్థానం... నాలుగు దశాబ్దాల అనుబంధానికి మరో అడుగు

- దేవనకొండ అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ బరిలోకి కట్ట వేణుగోపాల్ రావు

- విమర్శలకు సేవా కార్యక్రమాలే సమాధానమంటూ విలేకరుల సమావేశంలో వెల్లడి





దేవనకొండ, నవంబర్ 17 సీమ రత్నం న్యూస్ : దేవనకొండ ఒకప్పుడు వ్యవసాయమే జీవనాధారంగా దేవనకొండకు వచ్చి, ఇక్కడి నేలతో, ఇక్కడి ప్రజలతో అనుబంధం పెంచుకున్న కుటుంబం కష్టకాలంలో గ్రామ ప్రజలు అందించిన అండను మరువకుండా, తమ వంతుగా గ్రామానికి సహాయ సహకారాలు అందిస్తూ వచ్చిన కుటుంబం ఇప్పుడు గ్రామ అభివృద్ధిలో మరింత బాధ్యత తీసుకోవాలనే ఉద్దేశంతో సర్పంచ్ ఎన్నికల బరిలోకి దిగింది . అదే కట్ట వేణుగోపాల్ రావు కుటుంబ ప్రస్థానం.దేవనకొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ కూటమి బలపరిచిన కట్ట వేణుగోపాల్ రావు మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుటుంబ నేపథ్యం, గ్రామంతో తమకున్న అనుబంధం, గతంలో చేపట్టిన సామాజిక కార్యక్రమాలు, ఎన్నికల్లో పోటీ చేయడానికి గల కారణాలను వివరించారు. తనకు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలకు మరింత సేవ చేసేందుకు ఉపయోగించుకోవాలన్నదే తన సంకల్పమని తెలిపారు.

వ్యవసాయంతో మొదలైన అనుబంధం... గ్రామ ప్రజలతో పెరిగిన బంధం

తన తండ్రి రామారావు గారు సుమారు నాలుగు దశాబ్దాల క్రితం గుంటూరు ప్రాంతం నుంచి దేవనకొండకు వచ్చి వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించారని వేణుగోపాల్ రావు గుర్తుచేశారు. స్థానిక కుటుంబాల నుంచి వ్యవసాయ భూములను కౌలుకు తీసుకుని సాగు చేస్తూ, వ్యవసాయ పనుల ద్వారా స్థానికులకు ఉపాధి కల్పించారని తెలిపారు. రైతుల కష్టసుఖాలను దగ్గరగా చూసిన తన తండ్రి, వ్యవసాయ అనుభవంతో ఇతర రైతులకు కూడా పంటల సాగు, మందుల వినియోగం వంటి విషయాల్లో తనకు తెలిసిన సూచనలు, సలహాలు అందించేవారని వివరించారు.వ్యవసాయంలో ప్రతి కాలం ఒకేలా ఉండదని, పంటలు ఆశించిన దిగుబడిని ఇవ్వకపోవడం, నష్టాలు ఎదురుకావడం వంటి కష్టకాలాలు తమ కుటుంబానికీ వచ్చాయని తెలిపారు. అటువంటి సమయంలో దేవనకొండ గ్రామ ప్రజలు తమ కుటుంబానికి అండగా నిలిచారని, ఆ సహాయ సహకారాలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు చూపిన ఆదరణ, ఆప్యాయత తమ కుటుంబానికి దేవనకొండతో విడదీయలేని అనుబంధాన్ని ఏర్పరిచాయని చెప్పారు.తన తండ్రి రామారావు గారు అప్పట్లో చెప్పిన మాటలను ఇప్పటికీ మరిచిపోలేదని, మనకు కష్టకాలంలో అండగా నిలిచిన గ్రామానికి మనం కూడా చేతనైనంత మంచి చేయాలని, ప్రజలకు ఉపయోగపడేలా జీవించాలని ఆయన ఇచ్చిన సందేశమే తమకు మార్గదర్శకమని వేణుగోపాల్ రావు తెలిపారు. తండ్రి చూపిన అడుగుజాడల్లో నడుస్తూ గ్రామానికి సేవ చేయాలనే ఆలోచనతోనే ఇప్పటివరకు ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.

పదవి లేకున్నా ఆలయాలకు,బడులకు సామాజిక కార్యక్రమాలకు సహకారం

ప్రజాసేవ చేయడానికి పదవి తప్పనిసరి కాదనే భావనతో తమ కుటుంబం గతంలోనే పలు కార్యక్రమాలకు సహకరించిందని వేణుగోపాల్ రావు తెలిపారు. దేవనకొండలోని చెన్నకేశవస్వామి దేవాలయ అభివృద్ధికి, అయ్యప్పస్వామి ఆలయానికి, దేవనకొండ మండల పరిధిలోని గద్దరాళ్ల మారెమ్మ అవ్వ మరియు పల్లెదొడ్డి మారెమ్మ దేవాలయానికి తమ కుటుంబం లక్షల రూపాయల విరాళాలు అందించిందని వివరించారు.ముఖ్యంగా కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన అయ్యప్పస్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతు ఆర్థిక సహకారం అందించామని, ఆలయంలో నిత్య దీపారాధనతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగేందుకు సహకరించామని పేర్కొన్నారు. అంతేకాకుండా పాఠశాలలు, సామాజిక కార్యక్రమాలు, గ్రామంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కూడా తమ వంతు సహాయం అందించామని తెలిపారు. ఈ సహకారాలు ఏదో ఒక పదవిలో ఉండి చేసినవి కావని, గ్రామంతో ఉన్న అనుబంధం, మానవతా దృక్పథంతోనే అందించామని స్పష్టం చేశారు.గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సొంత సమస్యలుగా భావించి, సాధ్యమైనంత వరకు పరిష్కారానికి సహకరించామని తెలిపారు. అన్ని కులాలు, సామాజిక వర్గాల ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ, వారి సుఖదుఃఖాల్లో భాగస్వాములయ్యామని చెప్పారు. గ్రామానికి ఏదైనా చేయాలనే ఆలోచన తమ కుటుంబంలో ఎప్పటి నుంచో ఉందని, ఆ సేవా భావాన్ని మరింత విస్తరించాలన్నదే తన ఉద్దేశమని వెల్లడించారు.

విమర్శల మధ్య వేణుగోపాల్ రావు స్పందన... సర్పంచ్ పదవి అధికారం కాదు, ప్రజలకు బాధ్యత

ఇటీవల కొందరు నాయకులు తమ కుటుంబంపై విమర్శలు చేస్తూ, గ్రామంలో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని వేణుగోపాల్ రావు విలేకరుల సమావేశంలో ఆరోపించారు. అయితే తమ కుటుంబం దేవనకొండకు వచ్చినప్పటి నుంచి ప్రజలతో కొనసాగిస్తున్న అనుబంధం, గతంలో చేపట్టిన సహాయ కార్యక్రమాలను గ్రామ ప్రజలు పరిశీలించాలని కోరారు.స్థానికులు, స్థానికేతరులు అనే చర్చల కంటే గ్రామానికి ఎవరు ఏ విధంగా ఉపయోగపడుతున్నారు? గ్రామ సమస్యల పరిష్కారానికి ఎవరు ముందుకొస్తున్నారు? భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి ఎవరి దగ్గర స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయి? అనే అంశాలకే ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. గ్రామానికి మంచి చేయాలనే ఆలోచనకు ప్రాంతం, స్థానికత అడ్డంకి కాకూడదని, గ్రామ ప్రజలందరి ఆశీస్సులు, సహకారంతో అభివృద్ధి దిశగా ముందుకు సాగాలనేదే తన ఆకాంక్షని తెలిపారు.గతంలో తమ కుటుంబం చేసిన సేవా కార్యక్రమాలు ఎలాంటి పదవులు ఆశించి చేసినవి కావని, ప్రజలకు సహాయం చేయాలనే మానవతా దృక్పథంతోనే కొనసాగించామని చెప్పారు. అయితే గ్రామపంచాయతీ సర్పంచ్ హోదా లభిస్తే ప్రజల సమస్యలను మరింత బాధ్యతతో, క్రమబద్ధంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటివరకు గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం రిజర్వేషన్ కారణంగా పోటీ చేసే అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం ఈ స్థానం జనరల్ (అనరిజర్వుడ్) కేటగిరీలోకి రావడంతో ఎన్నికల్లో పాల్గొనే అవకాశం లభించిందని వివరించారు. తన తండ్రి రామారావు గారు చూపిన మార్గంలో నడుస్తూ, గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ఆశయాన్ని నెరవేర్చేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.సర్పంచ్ పదవిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలనే ఆలోచన తమకు లేదని, అక్రమ సంపాదన కోసం కానీ, వ్యక్తిగత లాభాల కోసం కానీ తాము ఎన్నికల్లోకి రావడం లేదని స్పష్టం చేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీరు, మురుగునీటి కాలువలు, వీధి దీపాలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డు, ప్రతి సామాజిక వర్గం ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనుకుంటున్నట్లు వెల్లడించారు.గతంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తమకు సాధ్యమైనంత మేర గ్రామానికి సేవలు అందించారని గుర్తుచేస్తూ, తనకు కూడా అవకాశం లభిస్తే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని అన్నారు.మా కుటుంబం కష్టకాలంలో ఉన్నప్పుడు దేవనకొండ ప్రజలు అండగా నిలిచారు. ఆ సహాయాన్ని ఎప్పటికీ మరువలేం. మా తండ్రిగారు కూడా గ్రామానికి మంచి చేయాలని, ప్రజలకు ఉపయోగపడాలని ఎప్పుడూ చెప్పేవారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు సర్పంచ్‌గా పోటీ చేస్తున్నానని పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు సహాయం చేయాలనే మా ఆలోచన మారదు. సర్పంచ్ బాధ్యత లభిస్తే గ్రామ అభివృద్ధికి మరింత క్రమబద్ధంగా కృషి చేస్తాం. రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలందరి మద్దతు, ఆశీస్సులు కోరుకుంటున్నాం అని వేణుగోపాల్ రావు పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండి గింజల రంగన్న, ఎంపీటీసీ ఆకుల వీరేష్, మాజీ సైనికుడు, జనసేన నాయకుడు రామాంజి, జనసేన నాయకుడు చంటిబాబు, సరోజ, టీడీపీ నాయకులు శిలివేరి శ్రీరాములు, ముద్దన సదాశివరావు, కుక్కల తిమ్మయ్య, బండల రామాంజనేయులు, రంగయ్య, ఆటో రంగయ్య, బజారి రమేష్ తదితరులు పాల్గొన్నారు. పలువురు వార్డు సభ్యులు, కార్యకర్తలు కూడా హాజరయ్యారు.

లోకల్ నాన్ లోకల్ కాదు గ్రామ అభివృద్ధి ముఖ్యం

- గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత మాది





దేవనకొండ నవంబర్ 17 సీమ రత్నం న్యూస్ : దేవనకొండ మండలం దేవనకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి అయినటువంటి కట్టా వేణుగోపాలరావు వారి నివాసం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నాకు పోటీ చేసే అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషం కానీ గత నాలుగు రోజులుగా కొంతమంది నాయకులు మా గురించి మాట్లాడుతూ మాపై దుష్ప్రచారం చేస్తూ గ్రామంలో ఏవేవో అపోహలు సృష్టిస్తూ మాపై నిందలు వేస్తున్నారు మరి గత కొన్ని రోజులుగా చూసుకుంటే గ్రామంలో ఏ పదవి లేకుండా కూడా మంచి మానవత దృక్పథంతో కొన్ని కార్యక్రమాలు చేస్తూ గ్రామస్తులు మా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను మా సమస్యగా భావించి మరి ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కలిగించారు కనుక ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నందున అది కూడా మా గ్రామ సర్పంచ్ని జనరల్ రావడంతో మేము సర్పంచ్ గా పోటీకి వచ్చాము అంతేకానీ పదవులు అడ్డం పెట్టుకొని అక్రమ సంపాదన సంపాదించుకొని మా కడుపు నింపుకోవాలని మేము రోజు కూడా అనుకోలేదు మరి ఇంత ముందు నాయకులు ఎంతోమంది సర్పంచులుగా ఎంపీటీసీగా అలాగే పోటీ చేశారు వాళ్లు కొన్ని రోజులుగా గ్రామానికి సేవ చేశారు మరి మేము కూడా గత 40 సంవత్సరాల నుండి ఇదే గ్రామాలో ఉంటూ మా స్వయం కృషి తో ఎదుగుతూ అన్ని కులాల సామాజిక వర్గాలకు తోడు గా ఉంటూ వివిధ సామాజిక కార్యక్రమాల్లో కూడా పాల్గొట్టు ఈ గ్రామంలో ఉన్నటువంటి వివిధ గుడులకు, బడులకు మరియు వివిధ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటు మా వంతు అభివృద్ధి కి కృషి చేయడం జరిగింది. మేము ఆనాడు ఇక్కడికి వచ్చిన తర్వాత ఎటువంటి సంపాదన ఆశించి రాలేదు కానీ ఇక్కడ ప్రజలే మాకు తోడుగా నిలిచారు కానీ ఈరోజు సభాముఖంగా తెలియజేస్తూ లోకలా నాన్ లోకల్ కాదు గ్రామ అభివృద్ధి ముఖ్యం గ్రామ బాగోగులు ముఖ్యం కష్టకాలంలో కష్ట కాలంలో మాకు అండగా నిలిచిన గ్రామ ప్రజలకు మంచి చేయాలని అనే ఉద్దేశంతోనే ఈ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని మేము సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేయడం జరుగుతుంది కావున గ్రామ ప్రజలు ఎవరి మాటలు వినకుండా మాపైవస్తున్న విమర్శలను నమ్మకుండా, అభివృద్ధికి మీ తొడ్పాటు కావాలని ఆకాంశిస్తు, మాకు ఒక అవకాశం ఇవ్వాలని ఈ సభా ముఖంగా కోరకుంటున్నాము.ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. బండి గింజల రంగన్న. ఆకుల వీరేష్. జనసేన ఉచిరప్ప.బుసల రామాంజి సరోజినీ.నాయకులు శిలివేరీ శ్రీరాములు. రామాంజిని. ముద్దన సదా శివ రావు. మరియు వార్డ్ మెంబర్స్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.


తల్లి తండ్రులను అనాధలుగా ఇంటి నుండి

గెంటేయకండి యువ కుటుంబికుల్లారా మీ కాళ్లు మొక్కుతా

- ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు కోరారు



మార్కాపురం జిల్లా కంభం, బేస్తవారిపేట , నవంబర్ 17, సీమ రత్నం న్యూస్ : అన్ని ఉండి అందరూ ఉండి ఉమ్మడి కుటుంబం 20 గ్రామాల్లో పెద్దమనిషిగా చెలామని ఐన రోజులు ఆనాడు భర్త చనిపోవడంతో మానసికంగా క్రుంగిపోయి నా అన్న వారు పదులసంఖ్యలో కుటుంబాలు ఉండి రామ్మా అని పిలిచేవారు ఆదుకునేవారు లేక అనాధగా కంభం బేస్తవారిపేట అర్ధవీడు గిద్దలూరు ప్రాంతాల లో తిరుగుతున్న అవ్వను తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో ఆదరణ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వృద్ధుల అనాధాశ్రమంలో చేర్పించినట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు (ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్) వారు తెలిపారు తల్లి తండ్రులను ఇంటి నుండి గెంటేయొద్దని యువ కుటుంబీకుల్లారా మీ కాళ్లు మొక్కుతా అంటూ ఆవేదన వ్యక్త పరుస్తూ కోరారు వివరాల లోకి వెళితే గత కొంతకాలంగా ఖమ్మం జిల్లా బేతంపూడి కి చెందిన కుమ్మర లక్ష్మీదేవి మానసికంగా ఇక్కడ తిరుగుతుందేది ఆమె మాటలలో నాకు ముగ్గురు కొడుకులు నలుగురు కూతుర్లు ఉన్నారు కానీ ఎవరు నన్ను పట్టించుకోవడం లేదు నాకు ఉన్నటువంటి యావధాస్తి తీసేసుకున్నారు నాకు వచ్చే పెన్షన్ కూడా నాకు ఇవ్వరు వాళ్లే తీసుకుంటారు బుక్కెడన్నం పెట్టడం లేదని కన్నీళ్ళ పర్వంతమై గుక్క పెట్టి ఏడుస్తూ చెప్పింది మానసిక పరిస్థితి బాగాలేదు కాబట్టి ఇది నిజమా అబద్దమా అనేది ఉంది వాస్తవంగా ఒకవైపు చలి మరోవైపు దోమలు బెడద అడుక్కుంటే కానీ ఆకలి తీర్చుకోలేని పరిస్థితి మానసికంగా తీవ్రంగా దెబ్బతిని కుటుంబాన్ని తలుచుకుంటూ తీవ్రంగా రోజు ఏడుస్తూ ఉండేది ఇంతటి దీన స్థితిలో ఉన్న అవ్వకి మదిరలోని ఆదరణ ఫౌండేషన్ వారికి అవ్వ గురించి తెలపగా చేర్చుకుంటామన్నారు. వెంటనే తీసుకొని అవ్వను వృద్ధాశ్రమంములో చేర్పించాము బాగాచూసుకుంటామని తెలిపిన ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సీకి బి యస్ నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పర్వతం రాజేశ్వరి,ఏరువ రమణారెడ్డి యల్లా మణికంఠ మండ్ల హారిక అంగన్ వాడి సహాయకురాలు మానం ఉమా టి డి పి యువ లీడర్ ముత్తుముల యల్లారెడ్డి కాకర్ల వెంకటేశ్వర్లు దానం సి పి ఐ మార్కాపురం రైల్వే కానిస్టేబుల్స్ సంఘతాల శేషయ్య డి కృష్ణారెడ్డి హెడ్ కానిస్టేబుల్, విశాలాంధ్ర విలేఖరి వలి గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణ బాబు మరి కొంతమంది ఆర్థిక సహాయ సహకారాలతో ఆశ్రమంలో చేర్పించడం జరిగిందని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు.





అన్నప్రసాదవితరణకు విరాళం



శ్రీశైలం నవంబర్ 17 ,సీమ రత్నం న్యూస్. ఇంచార్జ్ బాలాజీ నాయక్ : శ్రీమతి పి.దుర్గాభవాని, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా వారు ఈ రోజు (17.11.2026) అన్నప్రసాదవితరణకు రూ.1,00,116/-లు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి యం. హరియానాయక్ , పర్యవేక్షకులు సి.హెచ్.కోమలి అందజేశారు. ఈ సందర్భంగా దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



సున్నిపెంట, శ్రీశైలం, నవంబర్ 17, సీమ రత్నం న్యూస్ రిపోర్టర్ వెంకటేష్ నాయక్ : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (17.11.2026) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.(కార్యనిర్వహణాధికారి ఉత్తర్వుల మేరకు) శ్రీశైలదేవస్థానం వారి ద్వారా జారీ.

సాంస్కృతిక కార్యక్రమాలు



శ్రీశైలం ,నవంబర్ 17, సీమరత్నం న్యూస్ ఇన్చార్జి బాలాజీ నాయక్ : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మప్రథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో) ఈరోజు (17.11.2026) శ్రీవాణి సాంస్కృతిక సంస్థ, రంగారెడ్డి వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో స్వామిరార శివలింగా, శాంభవీ జగదేక మాత, అమ్మా పరమేశ్వరీ, జననీ శివకామినీ, దేవదేవ ధవళాచల, చాలదా ఈ జన్మ చాలదా మొదలైన పలు భక్తిగీతాలను, అష్టకాలను లక్ష్మీనారాయణ, గోపాల్ రెడ్డి, భీమయ్య, కార్తీక్ కుమార్, సురేష్, మల్లేష్, నవీన్, సురేందర్, ఆనంద్, శ్రీశైలం, రమ్య, పద్మ, సుమతి, లావణ్య తదితరులు ఆలాపించనున్నారు. కాగా శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మప్రథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

హెచ్ విటమిన్ చేసే మాయ ఏమిటి?

విటమిన్ హెచ్ అంటే ఏమిటి? ఇది ఏయే ఆహార పదార్థాల్లో లభిస్తుంది?

కృతి, హైదరాబాద్

బీ కాంప్లెక్స్ విటమిన్లలో ఒకటైన బయోటిన్‌నే విటమిన్ హెచ్ అని కూడా అంటారు. మనం తీసుకునే ఆహారంలోని కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, మాంసకృత్తులను శరీరానికి అవసరమైన శక్తిగా మార్చడంలో బయోటిన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలాగే చర్మం, జుట్టు, గోళ్ల ఆరోగ్యాన్ని కాపాడటానికి, శరీరంలోని కణాల సాధారణ పనితీరుకు సహాయపడుతుంది. బయోటిన్ గుడ్డు పచ్చసొన, బాదం, వేరుశనగ, ఆక్రోట్ (వాల్‌నట్స్), పొద్దుతిరుగుడు గింజలు, సోయాబీన్స్, పప్పులు, చిలగడదుంప, బ్రకోలీ, పుట్టగొడుగులు లాంటి ఆహారాల్లో లభిస్తుంది. కాలేయం లాంటి అవయవ మాంసాల్లో కూడా ఇది ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా సమతుల్యమైన ఆహారం తీసుకునే వారిలో బయోటిన్ లోపం చాలా అరుదు. బయోటిన్ లోపం ఉన్నప్పుడు జుట్టు పలుచబడటం, చర్మంపై దద్దుర్లు రావడం, గోళ్లు బలహీనపడటం లాంటి లక్షణాలు కనిపించవచ్చు. అయితే ఈ లక్షణాలు ఇతర కారణాల వల్ల కూడా రావచ్చు. కాబట్టి జుట్టు రాలుతోందని లేదా గోళ్లు విరుగుతున్నాయని సొంతంగా బయోటిన్ మాత్రలు వాడకూడదు. అవసరమైతే వైద్యుల సలహా తీసుకోవాలి. ముఖ్యంగా అధిక మోతాదులో బయోటిన్ సప్లిమెంట్లు తీసుకోవడం వల్ల కొన్ని రక్త పరీక్షల ఫలితాలను తప్పుగా చూపించే అవకాశం ఉంది.

EDITED &PABLICESED AND WONED BYGOLLARAMANJINEYULU. PSBLICED AT DOOR NO.11-207-3 RAMAKRISHNANAGAR PATHIKONDA(VI&MANDAL)KURNOOL DIST, ANDRAPRADESH, PIN:518380. RAMAOFFSET PRINTERS DOOR NO. 1/85-D1, RAMAKRISHNANAGAR, PATTIKONDA, KURNOOL, PIN :518380, ANDHRAPRADESH, CANTCT NO. 7075090712,9177701527,RNI APTELNO :2022/82000. .EMAIL. ID, simaa ratnam2021@gmail.com